**FORMAT C-1**

(For candidate to publish in Newspapers, TV)

**Declaration about Criminal Cases**

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme Court in W.P. (Civil) No. 53 of 2011 ( Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name & address of Candidate : **ATHRAM SAKKU**

Name of Political Party : **BHARAT RASTRA SAMITHI**

(Independent Candidates should write "Independent" here)

Name of Election : **LOK SABHA**

Name of Constituency : **01- ADILABAD**

I **ATHRAM SAKKU** (Name of Candidate), a Candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

| Sl. No | Pending Criminal Cases | | | Details about cases of conviction for criminal offences | |
|---|---|---|---|---|---|
| | Name of Court | Case No. and Status of Case | Section (S) of Acts concerned and brief description of offence(s) | Name of Court & date (s) of order(s) | Description of offence(s) & Punishment imposed |
| 1. | PRL., JFCM, ASIFABAD | Cr.No.159/2018 (Pending) | 153-A, 427 IPC | PRL., JFCM, ASIFABAD | Not Applicable |
| 2. | JFCM, UTNOOR | Cr.No.269/2017 (Pending) | 147,148,120(B),427, 395,436 R/W 149 IPC | JFCM, UTNOOR | Not Applicable |
| 3. | JFCM, UTNOOR | Cr.No.112/2017 (Pending) | 147,148,120(B),427, R/W 149 IPC | JFCM, UTNOOR | Not Applicable |
| 4. | JFCM, UTNOOR | Cr.No.261/2017 (Pending) | 395, 398, 120(B), 188 IPC | JFCM, UTNOOR | Not Applicable |
| 5. | JFCM, UTNOOR | Cr.No.260/2017 (Pending) | 395, 398,427,188, 120(B) | JFCM, UTNOOR | Not Applicable |
| 6. | JFCM, UTNOOR | Cr.No.259/2017 (Pending) | 427, 120(b),188 | JFCM, UTNOOR | Not Applicable |
| 7. | JFCM, UTNOOR | Cr.No.258/2017 (Pending) | 448, 427, 120(b), 188 | JFCM, UTNOOR | Not Applicable |
| 8. | JFCM, UTNOOR | Cr.No.257/2017 (Pending) | 395, 398, 120(B), 188 IPC | JFCM, UTNOOR | Not Applicable |
| 9. | JFCM, UTNOOR | Cr.No.256/2017 (Pending) | 395, 398, 120(B), 188 IPC | JFCM, UTNOOR | Not Applicable |
| 10 | JFCM, UTNOOR | Cr.No.255/2017 (Pending) | 443, 120(B),427, 188 IPC | JFCM, UTNOOR | Not Applicable |
| 11 | JFCM, UTNOOR | Cr.No.254/2017 (Pending) | 448, 427, 120(b), 188 IPC | JFCM, UTNOOR | Not Applicable |
| 12 | JFCM, UTNOOR | Cr.No.253/2017 (Pending) | 395, 398, 120(B), 188 IPC | JFCM, UTNOOR | Not Applicable |
| 13 | JFCM, UTNOOR | Cr.No.276/2017 (Pending) | 147,148,307,120(B), 188 R/W 149 IPC | JFCM, UTNOOR | Not Applicable |
| 14 | JFCM, UTNOOR | Cr.No.272/2017 (Pending) | 147,148,427,120(B), 188 R/W 149 IPC | JFCM, UTNOOR | Not Applicable |
| 15 | JFCM, UTNOOR | Cr.No.268/2017 (Pending) | 447, 120(B),427, 435, 188 IPC | JFCM, UTNOOR | Not Applicable |
| 16 | JFCM, UTNOOR | Cr.No.265/2017 (Pending) | 447,448, 307, 427, 120(B),188 IPC | JFCM, UTNOOR | Not Applicable |
| 17 | JFCM, UTNOOR | Cr.No.266/2017 (Pending) | 448, 427, 120(b), 188 IPC | JFCM, UTNOOR | Not Applicable |
| 18 | JFCM, UTNOOR | Cr.No.270/2017 (Pending) | 147,148,120(B),427, R/W 149 IPC | JFCM, UTNOOR | Not Applicable |
| 19 | JFCM, UTNOOR | Cr.No.271/2017 (Pending) | 147,148,120(B),427, 188, R/W 149 IPC | JFCM, UTNOOR | Not Applicable |
| 20 | JFCM, UTNOOR | Cr.No.273/2017 (Pending) | 147,148,120(B),427, 188, R/W 149 IPC | JFCM, UTNOOR | Not Applicable |
| 21 | JFCM, UTNOOR | Cr.No.275/2017 (Pending) | 147,148,120(B),435, 188 IPC | JFCM, UTNOOR | Not Applicable |
| 22 | JFCM, UTNOOR | Cr.No.250/2017 (Pending) | 457, 380, 307, 120(b), 188 IPC | JFCM, UTNOOR | Not Applicable |
| 23 | JFCM, UTNOOR | Cr.No.249/2017 (Pending) | 147,448,120(B),427, 188 IPC | JFCM, UTNOOR | Not Applicable |
| 24 | JFCM, UTNOOR | Cr.No.251/2017 (Pending) | 457, 380, 120(b), 435, 188 IPC | JFCM, UTNOOR | Not Applicable |
| 25 | JFCM, UTNOOR | Cr.No.252/2017 (Pending) | 457, 380, 120(b), 427, 188 IPC | JFCM, UTNOOR | Not Applicable |
| 26 | JFCM, UTNOOR | Cr.No.113/2017 (Pending) | 147,148,447,448,120 (B), 427, R/W 149 IPC | JFCM, UTNOOR | Not Applicable |
| 27 | JFCM, UTNOOR | Cr.No.267/2017 (Pending) | 395, 398, 120(b), 188, 427 IPC | JFCM, UTNOOR | Not Applicable |
| 28 | JFCM, UTNOOR | Cr.No.246/2017 (Pending) | 147,188,353,427,120 (B), 307,153(A) IPC | JFCM, UTNOOR | Not Applicable |
| 29 | JFCM, UTNOOR | Cr.No.274/2017 (Pending) | 147,148, 435, 120(B), 427, 188 R/W 149 IPC | JFCM, UTNOOR | Not Applicable |
| 30 | JFCM, UTNOOR | Cr.No.264/2017 (Pending) | 395, 398, 120(b), 188, 427 IPC | JFCM, UTNOOR | Not Applicable |
| 31 | JFCM, UTNOOR | Cr.No.263/2017 (Pending) | 395, 398, 120(b), 188, 427 IPC | JFCM, UTNOOR | Not Applicable |
| 32 | JFCM, UTNOOR | Cr.No.262/2017 (Pending) | 447, 427,307,120(b), 188 IPC | JFCM, UTNOOR | Not Applicable |
| 33 | JFCM, UTNOOR | Cr.No.46/2017 (Pending) | 147,148, 435, 120(B), 427,395 R/W 149 IPC | JFCM, UTNOOR | Not Applicable |
| 34 | JFCM, UTNOOR | Cr.No.45/2017 (Pending) | 147,148, 435, 120(B), 427, R/W 149 IPC | JFCM, UTNOOR | Not Applicable |
| 35 | JFCM, UTNOOR | Cr.No.44/2017 (Pending) | 147,148, 120(B), 427, R/W 149 IPC | JFCM, UTNOOR | Not Applicable |
| 36 | JFCM, UTNOOR | Cr.No.43/2017 (Pending) | 147,148, 448, 120(B), 427, R/W 149 IPC | JFCM, UTNOOR | Not Applicable |
| 37 | JFCM, UTNOOR | Cr.No.42/2017 (Pending) | 147,148, 435, 120(B), R/W 149 IPC | JFCM, UTNOOR | Not Applicable |
| 38 | JFCM, UTNOOR | Cr.No.41/2017 (Pending) | 147,148, 435, 120(B), 427, R/W 149 IPC | JFCM, UTNOOR | Not Applicable |
| 39 | JFCM, UTNOOR | Cr.No.40/2017 (Pending) | 147,148, 435, 120(B), 427, R/W 149 IPC | JFCM, UTNOOR | Not Applicable |
| 40 | JFCM, UTNOOR | Cr.No.38/2017 (Pending) | 147,148, 435, 120(B), 427, R/W 149 IPC | JFCM, UTNOOR | Not Applicable |
| 41 | JFCM, UTNOOR | Cr.No.39/2017 (Pending) | 147,148, 435, 120(B), 427, R/W 149 IPC | JFCM, UTNOOR | Not Applicable |
| 42 | JFCM, Asifabad | Cr.No.51/2017 (Pending) | 147,143,188,435,148 R/W 149 IPC | JFCM, Asifabad | Not Applicable |
| 43 | JFCM, Asifabad | Cr.No.179/2017 (Pending) | 147,188,332,353, 427, 120(B), 307, 153(A), | JFCM, Asifabad | Not Applicable |
| 44 | JFCM, Asifabad | Cr.No.180/2017 (Pending) | Sec-3 of PD Act., 143,147,148,448, 427, r/w-149 IPC | JFCM, Asifabad | Not Applicable |
| 45 | JFCM, Asifabad | Cr.No.50/2017 (Pending) | 147,188 r/w 149 IPC | JFCM, Asifabad | Not Applicable |

* In the case of election to council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

**Note:** (i) Details should be given separately for each case in separate rows.

(ii) The matter in newspaper should be in font size of at least 12.

# హామీలు అమలు చేయని కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

- **బీఆర్ఎస్ నాయకులు**
- **ఇంటింటా జోరుగా ప్రచారం**

సీసీసీ నస్పూర్, మే 2: అమలుకు సాధ్యం కాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని నడిపెల్లి ట్రస్ట్ చైర్మన్ విజిత్‌రావు ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 18, 19వ వార్డుల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటువేసి ఎంపీగా కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ఆ పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పదేళ్లు ఉండి నిధులు, పరిశ్రమల కేటాయింపులు చేయకుండా తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసిందని ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని నంబర్‌వన్‌గా తీర్చిన కేసీఆర్‌కు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, కార్యదర్శి మెరుగు పవన్‌కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గరిసె రామస్వామి, కౌన్సిలర్ వంగ తిరుపతి, నాయకులు తిప్పని రామయ్య, గుంట జగ్గయ్య, గట్టయ్య, లాటుకూరి రాయలింగు, గుమ్మడి శ్రీనివాస్, జరుపుల రవి, ముక్కెర వెంకటేశ్, తిప్పని తిరుపతి, పంబాల ఎర్రయ్య, జాబ్రిగౌస్,తదితరులు పాల్గొన్నారు.



సీసీసీ నస్పూర్ : ప్రచారం చేస్తున్న ఎన్. విజిత్‌రావు, బీఆర్ఎస్ నాయకులు



లక్షెట్టిపేట : ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ కాంతయ్య

**బీఆర్ఎస్ పార్టీనే గెలిపించాలి**

చెన్నూర్, మే 2: పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీనే గెలిపించాలని కోరుతూ చెన్నూర్ పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆదేశాల మేరకు పట్టణంలోని 2, 3, 9వ వార్డుల్లో గురువారం గడపగడపకూ ఎన్నికల ప్రచారం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మోస పూరిత హామీలతో అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిందన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో ఆ పార్టీకి బుద్ధి చెప్పాలంటే బీఆర్ఎస్‌కు మద్దతుగా కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సుధాకర్, జోడు శంకర్, బీఆర్ఎస్ నాయకులు రాంలాల్ గిల్డా, మేడ సురేశ్‌రెడ్డి, జడల మల్లేశ్, ఆరీఫ్, భారతి, ధరణి సంతోష్, కొప్పుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

**కిష్టంపేటలో..**

చెన్నూర్ రూరల్, మే 2 : చెన్నూర్ మండలంలోని కిష్టంపేటలో పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుర్ర రాకేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**క్యాతనపల్లి మున్సిపాలిటీలో..**

రామకృష్ణాపూర్, మే 2: క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 17వ వార్డులో కౌన్సిలర్ రామిడి ఉమాదేవి కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటా తిరుగుతూ బీఆర్ఎస్ కరపత్రాలు అందిస్తూ కారు గుర్తుకు ఓటేసి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ నాయకుడు రామిడి లక్ష్మీకాంత్,అప్పాల రవి, బత్తుల మొగిలి, ప్రవీణ్, పంజాల కుమార్, నరేశ్వ, పులి లక్ష్మి పాల్గొన్నారు.



రామకృష్ణాపూర్‌లో..

**లక్షెట్టిపేటలో..**

లక్షెట్టిపేట,మే 2 : లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు ఇటిక్యాలలో గురువారం మున్సిపల్ చైర్మన్ నలుమాసు కాంతయ్య నాయకులతో కలిసి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ చాతారాజు రాజన్న, కోఆప్షన్ సభ్యుడు నూనె ప్రవీణ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు పాదం శ్రీనివాస్, నాయకులు పెట్టెం తిరుపతి, గోల్కొండ సత్తయ్య, చుంచు తిరుపతి, పెట్టెం స్వామి తదితరులు పాల్గొన్నారు.

**మందమర్రిలో..**

మందమర్రి, మే 2: మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని 11, 13, 16, 18 వార్డులలో మార్కెట్ ఏరియా, శ్రీపతినగర్, ఒకటవ జోన్ కాలనీ, ప్రాణహిత కాలనీ, గాంధీనగర్, దీపక్‌నగర్, పాత బస్టాండ్, యాపల్ ఏరియాలలో గురువారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, టీబీజీకేఎస్, మహిళా, యూత్, సోషల్ మీడియా వారియర్స్ పాల్గొన్నారు.



చెన్నూర్‌లో..



మందమర్రిలో..

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640258899, 9640468899

NT-311845-All

**CHANGE OF NAME**

By this deed I, The undersigned **SAYNIYA TANZEE D/o. MOHAMMED AYUB M/o. SUFIYAUNNISA** (Old Name) R/o. H.No.3-5-1/20, Madina Colony, Bhainsa Vill, R/M: Bhainsa, Dist. Nirmal T.S have changed my name and my mother name to **SANIYA TANZEE D/o. MOHAMMED AYUB M/o. SUFIYA BEGUM** (New Name) for all future purpose.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

# ఆత్రం సక్కును గెలిపించాలి

ఆసిఫాబాద్ టౌన్,మే 2 : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ పట్టణంలోని నూర్‌నగర్, తుమ్మి గూడ తదితర కాలనీల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కేసీఆర్ ప్రచారంపై 48 గంటల నిర్బంధం విధించడం చోటే భాయ్ బడే భాయ్ ఒక్కటే అనే దానికి నిదర్శనమని తెలిపారు. ఎన్ని నిర్బంధాలు విధించినా బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు ఆపలేరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అహ్మద్, ఉద్యమ గాయకుడు ఇర్ఫాన్, నాయకులు నిసార్, చిలువేరు వెంకన్న, సాజిద్, అమర్ బిన్ అహ్మద్, ఇస్లాం, రవి, అహ్మద్, కార్తీక్, శైలెందర్, సుప్రజ, ఉమ, లలిత, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



ఆసిఫాబాద్ టౌన్ : ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**కేసీఆర్‌కు మద్దతుగా నిలవాలి**



రెబ్బెన : రోళ్లపహాడ్ గ్రామంలో..

రెబ్బెన, మే 2: రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్‌కు మద్దతుగా ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి అత్రం సక్కు ను భారీ మోజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డి, ఎంపీపీ జుమ్మిడి సౌందర్య, పీఏసీఎస్ చైర్మన్ కార్నాథం సంజీవ్‌కుమార్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మల్రాజు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. రెబ్బెన మండలం లోని రోళ్లపహాడ్, గోలేటి తో పాటు పలు గ్రామాల్లో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గజ్జల సత్యనారాయణ, ఎంపీటీసీ సంగం శ్రీనివాస్, ఏఎంసీ మాజీ చైర్మన్ పర్లపల్లి వనజ, మాజీ జడ్పీటీసీ అజ్మీరా బాబురావు, మాజీ సర్పంచ్‌లు పోటు సుమలత, మంజిలి హన్మక్క, మడే చిన్నయ్య, మాజీ ఉపసర్పంచ్ కొడిపె వెంకటేశ్, నాయకులు కడతల మల్లయ్య, పల్లె రాజేశ్వర్‌రావు, దుర్గారావు, పంబాల శ్రీనివాస్, పరికిపండ్ల సత్యనారాయణ, వెయిగండ్ల కృష్ణ, అక్కెవార్ దయాకర్, సంగెం శంకర్, ప్రతాప్, కార్యకర్తలు, తదితరులున్నారు.

## నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలి

మందమర్రి రూరల్ మే 2 : అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను వినియోగదారులకు సరఫరా చేయాలని అధికారులు, సిబ్బందిని సీజీఎం ప్రాజెక్ట్(వరంగల్) కే.రాజీవ్ చౌహాన్ ఆదేశించారు. గురువారం మందమర్రి మండలంలోని అందుగులపేట సబ్ స్టేషన్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఆయన వెంట మంచిర్యాల రూరల్ ఏడీఈ రాజశేఖర్, మంచిర్యాల ఏడీ కన్‌స్ట్రక్షన్ వెంకటేశ్వర్లు, ఏఈ మల్లేశం ఉన్నారు.

## మందమర్రిలో ఫ్లాగ్‌మార్చ్

మందమర్రి, మే 2: మందమర్రిలో గురువారం పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సీఐ శశీధర్, బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ రాకేశ్ మిశ్రా, మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, కాసిపేట, రామకృష్ణాపూర్ ఎస్ఐలు ప్రవీణ్‌కుమార్, రాజశేఖర్ బీఎస్ఎఫ్, పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనాలను ఏర్పాటు చేయాలి

కాగజ్‌నగర్, మే 2 : వయోధికుల అనారోగ్యాల దృష్ట్యా వారి వైద్య సదుపాయాల కోసం ఆరోగ్య వాహనాలను ఏర్పాటు చేయాలని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి మార్త సత్య నారాయణ జిల్లా వైద్యాధికారి వినతి పత్రం సమర్పించారు. ఆసిఫాబాద్, కౌటాల కేంద్రాల్లో ఆలన సంచార ఆరోగ్య వాహనాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణ, ఎల్లాగౌడ్, కలికోట రమణయ్య, నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఫలితాల విడుదల

కాసిపేట, మే 2 : తెలంగాణ మోడల్ స్కూల్ 6వ తరగతితో పాటు ఖాళీగా ఉన్న 7 నుంచి 10వ తరగతి వరకు నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయని కాసిపేట తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నాగమల్లయ్య తెలిపారు. పరీక్షకు హాజరైన విద్యార్థులు telanganams.cgg.gov.in వైబ్ సైట్‌లో హాల్ టికెట్ నంబర్, పుట్టిన తేదీ ద్వారా ఫలితాలను తెలుసుకోవచ్చన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

భీమారం, మే 2 మండలంలోని బూర్గుపల్లిలో డీసీఎంఎస్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భూక్యా రాజ్ కుమార్ నాయక్ రైతులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లాకు అదనపు బ్యాలెట్లు

నస్పూర్, మే 2 : లోక్‌సభ ఎన్నికల కోసం అదనపు ఈవీఎం బ్యాలెట్ యూనిట్‌లు వచ్చాయని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. గురువారం నస్పూర్‌లోనీ ఈవీఎం గోదాంలో అదనపు కలెక్టర్ మోతీలాల్, ఎన్నికల తహసీల్దార్ శ్రీనివాస్‌తో కలిసి బ్యాలెట్ యూనిట్లను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల బరిలో 42 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున అదనపు బ్యాలెట్ యూనిట్‌లు అవసరమైందని, ఈ మేరకు ఈసీఐఎల్ కంపెనీ నుంచి జిల్లాకు 1800 అదనపు బ్యాలెట్ యూనిట్‌లు వచ్చాయని తెలిపారు.

## ఉత్పత్తి, ఉత్పాదకతపై జీఎం సమీక్ష

శ్రీరాంపూర్, మే 2 : శ్రీరాంపూర్ ఏరియా గనులు, డిపార్ట్‌మెంట్లు ఓసీపీలో ఉత్పత్తి, ఉత్పాదకతపై గురువారం జీఎం కార్యాలయంలో అధికారులతో జీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. రక్షణ చర్యలు, వేసవిలో కార్మికుల ఆరోగ్య సంరక్షణ, బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతపై పెంపుపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూజీఎం, అధికారులు పాల్గొన్నారు.

## మక్క పంట దగ్ధం

జన్నారం, మే 2 :మండలంలోని రేండ్లగూడ గ్రామానికి చెందిన ముడికె ఐలయ్య మక్క పంట గురువారం ప్రమాదవశాత్తూ దగ్ధమైంది. గ్రామస్తులు, బ్లూకోల్ట్స్ పోలీసులు, అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలను ఆర్పివేశారు. మక్క పంటతో పాటు, సాగునీటికి వినియోగించే పైపులు దగ్ధమయ్యాయి. పక్కనున్న రైతులు తొట్ల నారాయణ, సంద లింగన్న పైపులు దగ్ధమయ్యాయి. రూ.30 వేల పంట నష్టం, పైపులు దగ్ధమై రూ.20 వేల నష్టం వాటిల్లినట్లు ఏవో శ్రీసంధ్య తెలిపారు. కిష్టాపూర్‌లో ఓ ఇంటి వద్ద నిల్వ ఉంచిన గడ్డి వాముకు మంటలు అంటుకోగా పోలీసు, ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకొని ఆర్పివేశారు. ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని బాధితులు కోరారు. ఇక్కడ బ్లూకోల్ట్స్ పోలీసులు శ్రీనివాస్, నిలేశ్‌నాయక్, ఫైర్ సిబ్బంది రమేశ్, మధూకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దాడి చేసిన వ్యక్తిపై కేసు

తాండూర్, మే 2 : దాడి చేసిన సంఘటనలో ఒకరిపై కేసు నమోదు చేసినట్లు మాదారం ఎస్ఐ అనూష తెలిపారు. టౌన్‌షిప్‌కు చెందిన మడిగంటి శ్రావణ్, సన్నాయిల రాజు మధ్య గురువారం ఉపాధిహామీ పని స్థలం వద్ద గొడవ జరిగింది. అక్కడి నుంచి తర్వాత శ్రావణ్ ఇంటికి వెళ్లి రాజు గొడవకు దిగాడు. అడ్డుగా వచ్చిన శ్రావణ్ సోదరుడు సతీశ్‌పై దాడికి దిగాడు. సతీశ్ ఫిర్యాదు మేరకు సన్నాయిల రాజుపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అనూష తెలిపారు.

## పేకాడిన ఆరుగురి అరెస్ట్

హాజీపూర్, మే 2: పేకాడుతున్న ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ సురేశ్ కుమార్ తెలిపారు. గురువారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం హాజీపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సింగాపూర్ గ్రామ శివారు రాజేశ్వర్‌రావుపల్లిలో పేకాడుతున్న ఆరుగురు నిందితులైన గడ్డం రవీందర్‌రెడ్డి, మారు వెంకట రెడ్డి, సీపెల్లి మొగి లి, గాడిపెల్లి సురేందర్, ఎనగందుల వెంకటేశ్, ఎనగందుల నందయ్యలను అరెస్ట్ చేసిననట్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.6వేల నగదు, స్వాధీనం చేసుకున్నారు.

## శిక్షణ శిబిరాలను సమర్థవంతగా నిర్వహించాలి

నస్పూర్, మే 1 : జిల్లాలో ఈ నెల 31వ తేదీ వరకు జరుగుతున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజ్‌వీర్ అన్నారు. గురువారం జిల్లా యువజన క్రీడా శాఖ కార్యాలయంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు శిక్షకులతో సమావేశం నిర్వహించారు. శిబిరాల్లో పిల్లలకు తాగునీటి వసతి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, అవసరమైతే వైద్య సిబ్బందిని సంప్రదించాలన్నారు. ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు తరగతులు నిర్వహించాలని సూచించారు.

## జాతీయ సమావేశాలకు కాగజ్‌నగర్ విద్యార్థిని

కాగజ్‌నగర్, మే 2 : కాగజ్‌నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ (లైఫ్ సైన్సెస్) డిగ్రీ ప్రథమ సంవత్సరం విద్యార్థిని పాయల్ మండల్ తమిళనాడులోని చెన్నైలో ద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్రీన్ ఇంజినీర్స్ ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో జరిగిన జాతీయ సమావేశంలోపాల్గొని ఐక్యరాజ్యసమితి రూపొందించిన సుస్థిర అభివృద్ధి అనే అంశంపై ప్రసంగించారు. విద్యార్థినితో పాటు కళాశాల వృక్ష శాస్త్ర అధ్యాపకుడు దేవేందర్ రెడ్డిని ప్రిన్సిపాల్ లక్ష్మీ నరసింహ, అధ్యాపకులు సన్మానించారు.